


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 22 జులై 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


# వర్షాకాలంలో ప్రజా సంక్షేమం కోసం

## జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**- 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచాము**
**- రైతు సంక్షేమం అన్నింటికన్నా ముఖ్యం**
**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సంక్షేమం కోసం వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,గడ్డం వివేకానంద, దామోదర రాజనర్సింహ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, వర్షాకాలం అయినందున జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులు,చెరువులలో నీటి నిల్వలు స్థాయి-వినియోగం,వానాకాలం సీజన్‌లో వ్యవసాయ సాగు, యూరియా నిల్వలు,ఎరువులు కొరత లేకుండా సమకూర్చడం, ప్రతి ఫర్టిలైజర్ షాపును తనిఖీలు చేపట్టి ఆయా షాపులలో ఉన్న నిల్వలు,నోటీస్ బోర్డులపై ఉంచిన వివరాల పరిశీలన చేసి పక్కదారి పట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జన జీవనానికి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, రహదారులు తెగిపోకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని, వాతావరణ సూచనలకు అనుగుణంగా జిల్లాలలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.



వర్షాల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జిల్లాలలో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. గిరిజనులు అంటూ వ్యాధుల బారిన పడకుండా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని,పశువులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు కలెక్టర్ల కార్యచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో నివేదికను అందించాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటికి సంబంధించి నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతి ఎరువుల షాపు వద్ద స్టాక్ వివరాలు తెలిసేలా బోర్డుపై ప్రదర్శించాలని, ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కావలసినంత అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని,రైతు సంక్షేమమే అన్నిటికన్నా ముఖ్యమని తెలిపారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదుల కొరకు ప్రతి జిల్లాలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. (మిగితా..2లో )

---

## విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉంది

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జూలై 21, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో చదువుతున్న 2 విద్యార్థినిలు అస్వస్థతకు గురికావడంతో వారిని ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నామని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి.రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్‌తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, మీడియా ప్రతినిధులు సందర్శించినప్పుడు వైద్యులు ఈ విషయాన్ని నిర్ధారించారని, చికిత్స కొనసాగుతుందని, ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి వెంట ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కొంత మంది కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని,ఇలాంటి అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



---

## బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్,జూలై 21సూర్య మేజర్ న్యూస్ :**

బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ పరిధిలో ఉండే ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల నిర్వహించిన జిల్లా ఎస్పీ,జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలను జారీ



చేశారు. 26 ఫిర్యాదులు రాగా సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీకి వచ్చే ఫిర్యాదులలో భూ సమస్యలలో కుటుంబ సభ్యుల మోసం, నకిలీ రిజిస్ట్రేషన్లు, డబల్ రిజిస్ట్రేషన్ లతో మోసం చేసే వ్యక్తుల పై ఫిర్యాదులు అందాయని, వాటిపై సరైన ఆధారాలతో కేసులను నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులపై, భార్యాభర్తల సమస్యలపై,కుటుంబ కలహాలు, తండ్రి కొడుకుల సమస్యల ఫిర్యాదులు, వడ్డీ వ్యాపారుల సమస్యలు, భూ సమస్యలు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలంటే 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఇందులో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత,సిబ్బందివామన్ తదితరులు పాల్గొన్నారు.

---

## నిబంధనల ప్రకారమే నిధుల ఖర్చు

**-మాజి సర్పంచ్ తుకారాం**

**వాంకిడి జూలై 21సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ నిధులను నిబంధనల ప్రకారమే ఖర్చు చేయడం జరిగిందని వాంకిడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బండె తుకారాం అన్నారు. సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి జీపీ నిధుల గోల్ మాల్ చేశారంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని



తప్పుబడుతూ మాట్లాడారు. గ్రామాభివృద్ధికి వచ్చిన నిధులను దుర్వినియోగం చేయలేదని, ప్రతీ పనిని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఎంబి రికార్డు చేయించి చేసినవే అని తెలిపారు. నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో బయట అప్పులు తీసుకొచ్చి నిధులు మంజూరు అయ్యాక వారి ఖాతాల్లో జమాచేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని బినామీలు పెట్టుకున్నారనే వార్తలో వాస్తవం లేదని అన్నారు. ( మిగితా...2లో )

సూర్య
www.suryaa.com
మంగళవారం 22 జులై 2025

# వర్షాకాలంలో ప్రజా సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి




**- 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచాము**
**- రైతు సంక్షేమం అన్నింటికన్నా ముఖ్యం**
**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, గతంలో చౌక ధరల దుకాణాలపై ప్రజలకు ఆసక్తి ఉండేది కాదని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రేషన్ కార్డు, చౌక ధరల దుకాణం విలువ పెరిగిందని అన్నారు. ఈ నెల 25 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, శాసన సభ్యులు,జిల్లా ఇన్చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని, జిల్లా కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది ఖాళీలను పరిశీలించి అవసరమైన మేరకు నియామకంతో పాటు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలో అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, డెంగ్యూ, మలేరియా ఇతర జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పంపిణీ చేసే ప్రాంతాలతో కార్యచరణ



రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులలో ప్రజల సహాయార్థం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయడం జరిగిందని, వర్షాకాల పరిస్థితులలో అధికారులందరూ అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అధికారులతో నిర్మల్




జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వర్షాకాలం కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం దోమలు, దోమల లార్వాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన పారిశుధ్య పనులు నిర్వహించడం ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చునని తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులతో పాటు, అవసరమైన మందులన్నీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి జిల్లాలో మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారుల సమన్వయంతో రైతులకు పంటలకు అవసరమయ్యే సాగునీరును అందించాలని పేర్కొన్నారు. రైతులందరికీ సరిపడినంత యూరియా, డిఏపి, ఇతర ఎరువులను అందించాలని తెలిపారు. అన్ని ఎరువులు, మందుల దుకాణాలలో అందుబాటులో ఉన్న ఎరువులకు సంబంధించి వివరాలను ప్రదర్శించాలన్నారు. ఎరువులు పక్కదారి పడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. అధిక వర్షాల వల్ల అకాల వర్షాలు సంభవిస్తే వరద నష్టాలను నివారించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తు నిర్వహణ బృందాలు (ఎన్డీఆర్ఎఫ్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిపిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, డిఎంహెచ్ఓ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, నీటిపారుదల శాఖ అధికారులు రవీందర్, అనిల్, గణేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం అన్ని శాఖలు సమన్వయంగా పని చేస్తూ రైతులకు, పౌరులకు అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేందుకు జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని, యూరియా కు సంబంధించి



సలహాలు సూచనలకు 8977741771 కాల్ చేయవచ్చునని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, ఇతర సంబంధిత శాఖల అధికారులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్.పి. చిత్తరంజన్, నీటిపారుదల శాఖ అధికారులు గుణవంత్ రావు, ప్రభాకర్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్,ఆసిఫాబాద్ వ్యవసాయ శాఖ ఎ.డి. మిలింద్ కుమార్, వైద్యశాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సిఐ శ్రీనివాస్ రావుకు ఆత్మీయ సన్మానం

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి వన్ టౌన్ నూతన సిఐ గాబాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళిత సంఘాల ఐక్యవేదిక, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్.



## జీవో 49 రద్దు చేయాలంటూ జన్నారంలో ఆదివాసీల బంద్

**జన్నారం, జూలై 21, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో జీవో నెంబర్ 49 రద్దు చేయాలంటూ సోమవారం జన్నారంలో ఆదివాసీ నాయకులు బంధు పాటించారు. ఆదివాసీలు ఇచ్చిన పిలుపుమేరకు పలు వ్యాపార సంస్థలు బందు పాటించాయి. బందు పాటించాలని ఉదయం నుంచి ఆదివాసీ నాయకులు తిరుగుతూ బందులో పాల్గొన్నారు. బందులో పాల్గొన్న వారిలో ఆదివాసీ నాయకులు రాయి సిడం ఖాళీ, తుడసం గంగు, మరుసుకోల వసంత్, మండేటి జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు, దుర్వ యశ్వంత్, తుమ్రం బొజ్జు, మెశ్రం శ్రావణ్ కుమార్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారమే నిధుల ఖర్చు
### -మాజి సర్పంచ్ తుకారాం

**మొదటి పేజీ తరువాయి...**

రూ.30 లక్షల నిధులు పక్కదారి పట్టించినట్లు పత్రికలో ప్రచూరించడం సరైంది కాదని, ప్రతీ సంవత్సరం పంచాయతీలో ఆడిట్ జరుగుతుందని, ముప్పై లక్షల నిధులు గోల్మాల్ చేస్తే అధికారులు ఎలా వదిలిపెడతారని ప్రశ్నించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొందరు నాపై తప్పుడు ఆరోపణలు సృష్టిస్తున్నారని, నా పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారి అవినీతి చిట్టా త్వరలో బయట పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటీసి అజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ పవన్ సాయి. బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎంగలి రాకేష్. అశు తోష్ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలి

**తలమడుగు జులై 21 సూర్య మేజర్ న్యూస్:**
టైగర్ కారిడార్ పేరుతో ఆదివాసీలను అడవి నుంచి దూరం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నారని తుడుం దెబ్బ జిల్లా డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్ అన్నారు.



మండలంలోని సుంకిడి అంతర్రాష్ట్ర రహదారిపై ఆదివాసి నాయకులు బైఠాయించి జీవో నెంబర్ 49 ను ఉపసంహరించుకోవాలని తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం బంద్ ను విజయవంతం చేయడం జరిగింది. జిల్లా డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 49 ఆదివాసీలకే కాకుండా జిల్లాలో నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరగబోతుందని అటవీ శాఖ అధికారుల చేతుల్లో కీలుబొమ్మల మారడం తప్ప వేరే ఉద్దేశం లేదని వాపోయారు. రవి శాఖ చట్టాల పేరుతో ఇక్కడి ప్రజలను అడవికి వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి వీలు లేకుండా టైగర్ కారిడార్ పేరుతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 350 గ్రామాల ప్రజల గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. త్వరలో ఈ జీవో నెంబర్ను ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మొత్తంలో ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తుడుం దెబ్బ అధ్యక్షులు జంగాల పోచ్చన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ భుజంగరావు, మండల యువజన అధ్యక్షుడు నరేందర్ ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఇమ్రాన్ ను సన్మానించిన కుప్టి గ్రామస్తులు

**నేరడిగొండ జులై 21 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొయ్యాడి గంగయ్య ఆధ్వర్యంలో ఎస్ ఐ ఇమ్రాన్ ను శాలువాతో



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బాధ వెంకటరమణ, నవీన్, రాజశేఖర్ రాజేందర్, ఆకాష్ తదితరు గ్రామ పెద్దలు ఉన్నారు.

## జిఓ నెం49 రద్దు చేయకపోతే కార్మికవర్గాన్ని కలుపుకొని ఐక్య పోరాటాలకు సిద్ధం

### -సిఐటియు మందమర్రి మండల నాయకులు

**రామకృష్ణాపూర్, జులై 21, సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ లో భాగంగా మందమర్రి మండలం రామకృష్ణపూర్ లో సింగరేణి సివిక్, రైల్వే సైడ్ అడ్డలలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు అధ్వర్యంలో నిరసన,జిఓ నెం 49 కాఫీల ధగ్ధం చెయ్యడం జరిగింది. బీజేపీ మోడీ



ప్రభుత్వం ఆదివాసీ, పేదలను వారి గ్రామల నుంచి,భూముల నుంచి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగింది.వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిఓ నెం 49 తీసుకురావడం జరిగింది. ఈ జిఓ అమలు జరపడం కోసం దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తున్నది.దీని వలన 339 గ్రామాలు,3 లక్షల ఎకరాల భూమిని ఆదివాసీలు,పేదలు కోల్పోవడం జరుగుతుంది. మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే కవ్వల్ టైగర్ జోన్,ప్రాణహిత కృష్ణ జింకల ప్రాంతం, శివ్వారం



మొసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఆదివాసీలకు, పేదలకు వ్యతిరేకంగా, వారి జీవితాలను పూర్తిగా నాశనం చేసేలా ఉన్నాయి. అలాగే కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు, బడాపెట్టుబడిదారులకు బానిసలను చేసే కుట్రలను కూడా బిజెపి మోడీ ప్రభుత్వం, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఆదివాసీ, గిరిజన, పేదలే కాకుండా కార్మికవర్గం కూడా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాలను విరమించుకోకుంటే ఐక్య పోరాటాలను ఉధృతం చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియు డివిజన్ అధ్యక్షుడు గందం రవి, మండల నాయకులు పెద్దలచ్చన్న, లక్ష్మి, స్వరూప, రాజేశ్వరి, రాజయ్య, బానయ్య, రవీందర్, వెంకటేషశ్వర్ రావు, నరేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సెంటివ్ విధానం పై సమీక్ష సమావేశం

**శ్రీరాంపూర్, జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్ఓ టు జిఎం ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం నాయకులతో ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల ఇన్సెంటివ్స్ విధానముపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఓ టు జిఎం ఎస్. త్యనారాయణ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన ఇన్సెంటివ్స్ విధానాన్ని గుర్తింపు సంఘం నాయకులకు వివరించడం జరిగింది. దానికి అనుగుణంగా ఉద్యోగులందరికీ ఇన్సెంటివ్స్ లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డీజీఎం ఐఈడి రాజన్న, గుర్తింపు సంఘం నాయకులు కొట్టే కిషన్ రావు, కొమురయ్య, బద్రి బుచ్చయ్య, నల్లపు సత్తయ్య, శంకర్, సధానందం, శ్రీనివాస్, సంతోష్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి దశల వారి పోరాటం:యుఎస్‌పిసి

**కాగజ్నగర్ ,జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ పట్టణంలో గల తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సి ఎస్ టి టి యుబి టి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేడి చరణ్ దాస్, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ నెల 23, 24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు.ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ



చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూఎస్ పిసి నాయకులు తలండి లక్ష్మణ్, యం. రాజకమలాకర్ రెడ్డి, జాడికేశవ్, మహేష్, శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనులు, కార్మికుల పరిరక్షణ కోసం ఉద్యమాలు - బి యం యస్

**శ్రీరాంపూర్, జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో బొగ్గు గనుల, కార్మికుల పరిరక్షణ కోసం బృహత్తర ఉద్యమాలకు బి ఎం ఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి జూలై 24 నుండి సెప్టెంబర్ 15 వరకు నాలుగు విడతలుగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు, శ్రీరాంపూర్ ఏరియా కు సంబంధించి ఉద్యమాల షెడ్యూలు తెలియజేసిన అధ్యక్షులు యాదగిరి సత్తయ్య శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి 24 జూలై నుండి 31పిట్ మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌ల ద్వారా కార్మికులను చైతన్య పరచాలి.05 ఆగస్టు నుండి 14 జన సంపర్క అభియాన్స్, ప్రజల ప్రజాప్రతినిధులకు మెమొరాండం అందజేత. 25 ఆగస్టు నుండి సెప్టెంబర్ 05




వరకు జిఎం కార్యాలయాల వద్ద కార్మిక వాడల్లో ప్రజా సమావేశాలు. 15 సెప్టెంబర్ 2025 న జిఎం కార్యాలయాల ముందు మహాధర్నా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, యాజమాన్యం ద్వారా మెమోరాండం అందజేత బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 23వ తేదీన అన్ని గనులు, ఓసీల వద్ద ఉదయం జెండాలు ఎగురవేసి కార్మిక వాడల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, మిట్టపల్లి మొగిలి, కుమ్మరి చంద్రశేఖర్, బుర్ర అరుణ్ గౌడ్, చల్ల ప్రశాంత్, శేఖర్ యాదవ్, నీరటి సురేష్, బొలిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ రాజకీయంలో కాక రేపుతున్న రాష్ట్రీయ గీతం రగడ



**సారంగాపూర్,జూలై 21,సూర్య మేజర్ న్యూస్**

గత శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్రీయ గీతం పాడుతున్న సమయంలో మహిళలతో సహా వేదికపైనున్న అందరూ రాష్ట్రీయ గీతానికి గౌరవంతో లేచి నిలబడి ఆలపించగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాత్రం నిలబడక పోవడంతో రాజకీయ కాక మొదలయ్యింది. రాష్ట్రీయ గీతాన్ని అగౌరవ పరిచినందుకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఒక రాష్ట్ర స్థాయి నాయకుడు రాష్ట్రీయ గీతాన్ని అవమాన పరచడం సబబు కాదంటూ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.మరోవైపు బిఆర్ఎస్ నాయకులు కూడా ఇదే అంశాన్ని లేవనెత్తుతూ సోషల్ మీడియా వేదికగా వీడియోలను వైరల్ చేస్తున్నారు.చిన్న విషయాన్ని పెద్దగా చూపుతూ మా నాయకుడిని కించపరిచేలా దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకుల తీరు సమంజసం కాదంటూ బిజెపి నాయకులు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రజల మనిషి అని,చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి దిగజారు రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజెపి నాయకులు ధ్వజమెత్తుతున్నారు. స్థానిక ఎన్నికలవేళ, ఆరోపణలు, ప్రత్యఆరోపణలు తో నిర్మల్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఇదే అదునుగా భావిస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్,నాయకులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారు.బిజెపి కూడా ఇదే అంశంపై సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే నాయకులతో వీడియోలు చేపిస్తూ తమ నాయకుడు కావాలని చేయలేదని, ప్రత్యర్థి పార్టీలు దుష్ప్రచారాన్ని చేస్తున్నాయని తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

## చలో గోవా కు తరలిరండి బీసీ సంక్షేమ సంఘం పిలుపు

### ఓబీసీ 10వ జాతీయ మహా సభలను జయప్రదం చెయ్యండి

**మందమర్రి, జులై 21, సూర్య మేజర్ న్యూస్.**

ఆగస్టు 7న గోవా లో జరిగే ఓబీసీ 10వ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ లు కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ల పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా నీలకంఠేశ్వర్ రావుల సారథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం చలో గోవా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలితులుగా ఉన్నవాళ్ళం నేడు పాలకులం కావాలనే ఎజెండాతో పోరాడి అంతిమంగా రాజకీయ అధికారాన్ని సాధించి బీసీల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాలని వారు కోరారు. మేమెంతో.. మాకంత.. అనే నినాదంతో హక్కుల కోసం పోరాడి విజయాలు సాధించుకుంటున్నామని ఆన్నారు. చక్కని బీచ్ లతో ప్రకృతితో పరవశించే పర్యాటక కేంద్రమైన గోవా లో నిర్వహిస్తున్న మహా సభకు బిసిలంత తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ నాయకులు తడిగొప్పుల రవిరాజ, జాడ క్రాంతి కుమార్, చెప్పాల రమేష్, కలీం, యోగానంద రావు, సంపత్, కలీల్, ఎర్రన్న, యాదగిరి, చింతల రమేష్, గరిగె సుమన్, ముష్కె అఖిల్, శ్రావణ్, అర్కటి రవీందర్, అనిల్, ఒమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన లిలింబుగూడ గ్రామస్తులు

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి-ఆడే గజేందర్

**నేరేడు గొండ, జులై 21, సూర్య మేజర్ న్యూస్:**

తాంసి మండలంలోని లింబుగూడ గ్రామస్తులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడియో గజేందర్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామస్తులకు పార్టీ



కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ నియోజవర్గంలో అభివృద్ధి కావాలంటే అధికార పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు తెల్ల రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వం ఆయన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కౌగల నారాయణ, శ్రీధర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ అశోక్, కౌడాల సంతోష్, వెంకన్న యాదవ్ రాజా బలి ధనుంజయ్ బాబు రెడ్డి వెంకట్ రెడ్డి అనుసు పటేల్ మల్లేష్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి తాంసి బీం పూర్ మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


# ఘనంగా ఆషాఢమాస బోనాలు

# శాకాంబరీ పూజ కార్యక్రమాలు

### -ఆలయ కమిటి నిర్వాహులచే మహా అన్న ప్రసాదం

**రామకృష్ణాపూర్, జులై 21, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీలోని (ఆర్కె 3) శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారికి సోమవారం పూజారి కటకం కుమారస్వామిచే శాకాంబరీ



ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున బోనమెత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక అన్న ప్రసాద్ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వ్యాపారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.

# ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన సీ.ఎం.వో డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్

**రామకృష్ణాపూర్, జులై 21, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ (కొత్తగూడెం) సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులను సందర్శించి పేషెంట్లకు సరైన చికిత్సలు అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. అలాగే ఎమర్జెన్సీ వార్డు, సెంట్రల్ ఫార్మసీ, కిచెన్లను తనిఖీ చేసి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేషంట్లను మర్యాద పూర్వకంగా రిసీవ్ చేసుకోవాలని అలాగే డ్యూటీ విషయంలో క్రమశిక్షణతో నిర్వహించాలని సంస్థకు మంచి పేరు తీసుకురావాలంటే అది క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమము లో రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డి.వై.సీ.ఎం.వో ప్రసన్న కుమార్, సీనియర్ పి.ఓ ఎండి మదర్ సాహెబ్, మ్యాట్రాన్ విజయలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జీవో 49 అమలు కాకుండా చూస్తాం కాంగ్రెస్ నాయకులు

**కాగజ్నగర్, జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళన కలిగిస్తున్న జీవో 49 ఆగుతుందని జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద రావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జిఓ 49ని రద్దు చేయాలనీ వినతి పత్రము సమర్పించారు. ఈ సందర్భంగా జీవో విడుదల జిల్లాలో అనంతర పరిస్థితులపై వారు కూలంకషంగా వివరించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 49 జీవో అమలు కాకుండా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గత నెల ఉట్నూర్ లో ఆదివాసులతో సమావేశామైన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివాసుల మనోగతం, జిఓ. వచ్చిన తర్వాత ఆదివాసుల ఆవేదన, ఆందోళన గురించి



ముఖ్యమంత్రి తో వివరిస్తూ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి సీతక్కతో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి జిఓ. గురించి వివరాలు తెలుసుకొని ఆదివాసులకు అన్యాయం చేసే జిఓ ని నిలిపివేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా జీవో అమలు నిలిపి వేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం త్వరలో ఉత్తర్వులు వెలువడతాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జీవో పూర్తిగా రద్దయ్యే విధంగా చేస్తామని జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆదివాసులకు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ దండే విటల్ మాట్లాడుతూ 2022లో అప్పటి ప్రభుత్వం హయాంలో జీవో రూపొందిందని కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. కేంద్ర ఒత్తిడితో జారీచేసిన జీవోకు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సరైనది కాదన్నారు. ప్రస్తుతానికి జీవో అమలు ఆగుతుందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జీవో పూర్తిగా రద్దయ్యే విధంగా చూసే బాధ్యత తమదేనన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో జీవో రూపొందిందని, బిజెపి ఒత్తిడితో జీవో జారీ అయిందనే విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించాలన్నారు. ఆ రెండు పార్టీలను క్షేత్రస్థాయిలో ప్రశ్నించాలని సూచించారు. అప్పుడే జీవో రద్దు సులభం అవుతుందన్నారు.

# అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన-మల్లెపూల నరసయ్య

### కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

### -ఆడే గజేందర్

**నేరడిగొండ జులై 21 సూర్య మేజర్ న్యూస్:**

అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన మల్లెపూల నరసయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ బజార్ హత్నూర్ మండలానికి చెందిన మల్లెపూల నరసయ్య నిజాయితీ నీతి బద్ధతతోఉండి కాంగ్రెస్ పార్టీ కొరకు శాయశక్తుల కష్టపడిన వ్యక్తిని అన్నారు. మల్లెపూల నరసయ్య నిజాయితీని గుర్తించి గ్రంథాలయ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ



బాధ్యతలు అప్పగించిందని అన్నారు. ఆయన నీతికి నిజాయితీకి దక్కిన గౌరవం అని తెలియజేశారు. తాను కూడా గ్రంథాలయంలో చదివి సివిల్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించానని, ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి ప్రతి ఏటా 50 లక్షల రూపాయలు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ అది బోజారెడ్డి, బోథ్ ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి సత్యవతి కోటేష్, బోథ్, ఇచ్చోడా బ్లాక్ ఆత్మ చైర్మన్ లు గొర్ర రాజు యాదవ్, అశోక్ లు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవో 49 రద్దుకు వ్యతిరేకంగా బందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు-అఖిలపక్షం

**కాగజ్నగర్ ,జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

ఆదివాసులకు ఉరితాడుగా మారిన జీవో 49 నీ రద్దుచేయాలని కోరుతూ ఈరోజు సోమవారం కాగజ్నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం. ప్లే కార్డులతో నిరసన తెలియజేస్తున్న సందర్భంగా జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనుసైగతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49 నీ వెంటనే రద్దు చేయాలనీ అయన కోరారు. కుమురం భీమ్ కన్జర్ వేషన్ కారిడార్ పేరిట ఆసిఫాబాద్ జిల్లాలో 339 గ్రామాల ఆదివాసీ ప్రజలు తమ ఊరికి ,భూములకు దూరం అయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నాయి. రాజ్యాంగంలోని 5వ సెద్యూల్ మరియు 1/70 పీసా చట్టాలను



ఉల్లంగిస్తూ ఈ జీవోను ఇచ్చారు అని మండిపడ్డారు. ఆదివాసులను తరిమి వేశాక తదనంతరం అడవిని, అడవిలోని ఖనిజ,సహజ వనరులను అదానీ,అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగమే టైగర్ కారిడార్ అని అయన అన్నారు . అడవినే నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసుల పట్ల ఇంతటి కఠిన నిర్ణయం సహించరానిదనీ, ఆదివాసుల మనుగడ కోసం జరిగిన ఈ బందులో బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు అంబాల ఓదెలు, ముంజం ఆనంద్ కుమార్ సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ ముంజం శ్రీనివాస్, చాపిలే సాయి కృష్ణ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం పార్టీ నాయకులు భోనగిరి కుమార్, అలువాల చంద్రయ్య, ఉట్ల రవి, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చాంద్ పాషా , పోషన్న, ప్రజా సంఘాల నాయకులు అబ్రహం జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# జి ఓ 49 ను నిలిపివేసిన తెలంగాణ ప్రభుత్వం

## అబేయన్స్ లో జీవో 49

**కాగజ్నగర్ టూన్ ,జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

ఆదివాసీల్లో అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో సర్కారు నిర్ణయం అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు జూపల్లి, సీతక్క సీఎంకు నివేదన. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు జీవో 49 అబేయన్స్‌లో పెడుతూ ఫారెస్టు డిపార్టుమెంటు ఉత్తర్వులు. ప్రజా ప్రభుత్వం అడవి బిడ్డలకు ఎప్పుడూ అండగా ఉంటుంది: కొండా సురేఖ. జీవో 49 మీద ఆదివాసీలు, గిరిజనులకు ఎటువంటి ఆందోళన వద్దని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడవి బిడ్డలకు ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఆదివాసీ బిడ్డ ధనసరి అనసూయ (సీతక్క) సమిష్టిగా నిర్ణయం తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదించగా ఆయన ఆదేశాల మేరకు సోమవారం జీవో 49 అబేయన్స్ లో పెడుతూ అటవీ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జీవో 49 మీద స్థానిక ఆదివాసీల్లో అనుమానాలు, అభ్యంతరాలు నెలకొన్న నేపథ్యంలో వాటిపై పలు దఫాలు మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, సీతక్క భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మంత్రులు సమావేశాలు నిర్వహించి, సమగ్ర వివరాలు సేకరించారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో స్థానిక కలెక్టర్ నుంచి మరొకసారి నివేదిక తెప్పించుకున్న ప్రభుత్వం... ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. పులుల కారిడార్ కవ్వాల్ అభయారణ్యంలో భాగంగా ఉన్న ఆసిఫాబాద్ ప్రాంతాన్ని కుమురంభీం పులుల కన్జర్వేషన్ రిజర్వుగా మారుస్తూ గత నెల 30న అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్ష 49 వేల హెక్టార్ల ను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. జీవో విడుదల కోసం 330 ప్రభావిత గ్రామాల ప్రజల్లో నెలకొన్న అనుమానాలా నివృత్తి చేసేందుకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో మంత్రులు సమగ్ర వివరాలు సేకరించారు. స్థానిక ఆదివాసీల విజ్ఞప్తి మేరకు... సీఎం రేవంత్ రెడ్డికి ఈ విషయాన్ని నివేదించి... అబేయన్స్ లో పెట్టాలని ప్రభుత్వం ముందడుగు వేసింది. అయితే, రానున్న రోజుల్లో కూడా ఆదివాసీలకు ఇబ్బందులకు రాకుండా చూసుకుంటామని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. తమ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ధ్యేయం అని వ్యాఖ్యానించారు.

# వామ్మో.. మైనర్ల డ్రైవింగ్..! జర జాగ్రత్త..



- ముగ్గురు, నలుగురితో బైక్ పై ప్రయాణం చేస్తుంటే...- చేతికందిన పిల్లలు శవాలుగా మారుతుంటే..
- మైనర్ల బైక్ రైడ్ ప్రమాదకరమైన ఆయుధం లాంటిదే



**లక్షెట్టిపేట, జూలై 21, సూర్య మేజర్ న్యూస్ :**



సరైన వయసు.. అవగాహన.. శిక్షణ లేని వ్యక్తి చేతిలో ఉన్న వాహనం ఒక ప్రమాదకర ఆయుధం వంటిదే. అది వారితోపాటు ఇతరులకు హానికల్గించక మానదు. 18 ఏళ్లలోపు వారు వాహనాలపై మోజుతో, స్నేహితులతో కలిసి సరదా కోసమో, ఇతరుల మెప్పు కోసమో బండి కనిపిస్తే చాలు ఉరకలేస్తూ.. సవారీ చేస్తున్నారు. దీనివల్ల ప్రమాదాల బారినపడి తమ ప్రాణాలను కోల్పోవడంతో పాటు ఇతరుల ప్రాణాలనూ చిక్కుల్లో పడేస్తున్నారు. కన్న వారి కలలను కలగా మిగిల్చి కానరాని లోకాలకు వెళ్లిపోతున్నారు. పెద్దలు కూడా వాహనాలను ఇచ్చే విషయంలో తమ బిడ్డలకు నచ్చచెప్పలేక పోతున్నారు. భరించలేదని కష్టం వచ్చాక.. దేవుడిని నిందిస్తున్నారు.

### చేతికందిన పిల్లలు శవాలుగా మారుతుంటే....


పిల్లలు పుట్టి తల్లిదండ్రుల గుండెలపై ఆడుకుని బుడిబుడి అడుగులు వేసింది మొదలు పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అనుక్షణం తాపత్రయ పడుతుంటారు తల్లిదండ్రులు. తమ స్థాయిని మరిచి చదువులు, తాహతుకు మించి పిల్లలు అడిగిందల్లా అందిస్తూ మా "బతుకుల్లా పిల్లలు బతకకూడదనే" సంకల్పంతో వారిని ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేద్దామని నిరంతరం శ్రమించి వారి ఆశలను త్యాగాలు చేస్తూ చదువులు చదివించి ప్రయోజకులుగా చూద్దామని ఎదురు చూస్తున్న తల్లిదండ్రులకు, అమ్మ బయటికి పోయి వస్తా అని కాసేపటికే శవమై తిరిగి వచ్చిన పిల్లల తల్లిదండ్రుల బాధ ఊహకందనివి. పిల్లల భవిష్యత్తు బాగుండాలని ముక్కోటి దేవవుళ్లకు మొక్కికోటి ఆశాలు పెట్టుకున్న తల్లిదండ్రుల కళ్ళముందే మితిమిరిన వేగంతో నిర్జీవంగా మారి గుండె కోతను మిగుల్చుతున్నారు. ఈ వ్యధ వర్ణించలేనిది. పిల్లలు టెన్త్ పాస్ అయ్యానో, ఇంటర్లో ర్యాంక్ వచ్చిందనో ముచ్చటపడ్డాడనో కోరుకున్న వాహానాన్ని కొనిచ్చి చేజేతులారా తమ పిల్లల ప్రాణాలను తామే బలిగొంట్టున్నారు. పిల్లల మరణాలు చూసిన తల్లిదండ్రులు జీవచ్ఛవాలుగా మిగులుతారు.

### రోడ్డుపైకి వస్తే వారి తల్లిదండ్రులపై కూడా కేసులు
### - ఎస్సై గోపతి సురేష్, లక్షెట్టిపేట.




కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బైకుల్లో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకఅడ్డదిడ్డంగా నడుపుతున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే జరిమానా విధిస్తున్నాం. వారి తల్లిదండ్రుల తోపాటు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. వారానికి రెండు సార్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మరోసారి పట్టుపడితే వాహన లైసెన్సు రద్దు చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తాం. ఖచ్చితంగా వయసు లేని డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్లు బైక్ లతో బయటి రాకుండా చూసుకునే బాధ్యత తలితండ్రులదే...!

### మైనర్ల చేతికి బైకులు ఇచ్చి... వారి ప్రాణాలు ప్రమాదంలో పెట్టకండి.
### - బెక్కెం సృజన్, బీఎస్పీ పార్టీ మండలాధ్యక్షుడు, లక్షెట్టిపేట.



కనీస అవగాహన లేని మేజర్ కానీ పిల్లలకు తల్లితండ్రులు బైక్ లను చేతికిచ్చి వారి కడుపుకోతను వారే మిగుల్చుకుంటున్నారు. జరుగుతున్న ప్రమాదాలను చూసి అయిన తల్లితండ్రులు మారాలి. గొప్పలకు పోయి కన్నీళ్లను మిగుల్చుకోకండి. పిల్లలు మారాం చేసిన తల్లితండ్రులు అర్థమయ్యేలా చెప్పాలి లేదంటే కౌన్సిలింగ్ ఇప్పించి అయిన మార్చుకోవాలి. పిల్లల తప్పుకు తల్లితండ్రులు బాధ్యత వహించాల్సివుంటుంది.

## తొలి తరం ఆదివాసి ఉద్యమ నేత
### స్వర్గీయ సిడం శంభు పటేల్:ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :**

తొలి తరం ఆదివాసి ఉద్యమ నేత,ఆఖరి క్షణం వరకు ఆదివాసుల హక్కులకై పోరాడిన యోధుడు స్వర్గీయ సిడం శంభు పటేల్ అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.ఉట్నూర్ మండలం మత్తడిగూడా లో సిడం శంభు పటేల్ 7వ



వర్ధంతి సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి తో కలిసి ఆమె పాల్గొన్నారు.సమాధి వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆదివాసి హక్కులే జీవితంగా భావించిన హక్కుల యోధుడు సిడం శంభు పటేల్ అని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ పోరాట వీరుడిగా,తుడుం దెబ్బ వ్యవస్థాపకుడిగా ఆదివాసీల మనుగడ కోసం అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్ రావు, తుడుం దెబ్బ నాయకుడు పురుక బాపూరావు, మాజీ సర్పంచులు బొంత ఆశ రెడ్డి, కనక ప్రతిభ-వెంకటేష్,సిడం సోనేరావు, పలువురు ఆదివాసీ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళ ను సద్వినియోగం చేసుకోండి
### - మల్యాల కరుణాకర్

**గుడిహత్నూర్ జూలై 21 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 25న నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్అన్నారు.సోమవారం జాబ్ మేళ కరపత్రాలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సహకారంతో



ఉట్నూర్ లోని జెసిఎన్ ఫంక్షన్ హాల్ పెరక గూడలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ జాబ్ మేళాలను మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాకిడే ఏక్ నాథ్,మడావి దేవరావు,పవార్ రాజు, గణేష్ గౌడ్, క్రిష్ణ, పరుశురాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్న డీఈవో పై చర్యలు తీసుకోవాలి
### ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్

**జన్నారం,సూర్య మేజర్ న్యూస్ :**



పలువురు ఉపాధ్యాయుల పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్న మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జన్నారం మండల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో జారీ చేసిన సర్దుబాటు ఉత్తర్వులను అతిక్రమించి తాను ఇష్టానుసారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సర్దుబాటును చేసినట్లు అర్థమవుతుందని అన్నారు. కొన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నా కూడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయకపోవడం విస్మయానికి గురిచేస్తుందన్నారు. అదేవిధంగా పాఠశాల సందర్శన సమయంలో చిన్నచిన్న కారణాలకే ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు జారీ చేస్తూ తన ఆఫీసుల చుట్టూ తింపుకుంటూ కొంతమంది ఉపాధ్యాయులను ఏజెంట్లుగా పెట్టుకొని పలువురు ఉపాధ్యాయులను మంచిర్యాల డీఈవో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాయి సెంటర్ రాజ్ గోండ్ సేవా సమితి నూతన మండల కమిటీ ఎన్నిక

**కెరమెరిసూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రం కుంరం భీమ్ హాట్టి బేస్ క్యాంప్‌లో రాయి సెంటర్ రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు మడావి శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం ఎన్నికల సమావేశం నిర్వహించారు.మండల అధ్యక్షులుగా పెందోర్ మోతిరం, ఉప అధ్యక్షులు గా కుడుమేత జాలింషావు, ఆత్రం రాము ప్రధాన కార్యదర్శి గా ఆత్రం తుకారాం, కార్యదర్శిగా సిడం ధర్ము, కోశాధికారులగా ఆత్రం లింబరావు,ఆత్రం సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెందోర్ మాట్లాడుతూ రాయి సెంటర్ అనేది ఆదివాసులకు కోర్టు లాంటిది, అదేవిధంగా సాంస్కృతిక సంప్రదాయలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించే విదంగా అందరం కల్సికట్టుగా పయనిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాయి సెంటర్ రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు ఆత్రం చందాన్ షావు, ఆత్రం లింగు, మండలం ఝరి రాయి సెంటర్ సర్మేడి ఆత్రం బొజ్జిరావు, మాజీ మండల సర్మేడి మాడవి రఘునాథ్ రావు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు కుద్మేత సోము, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు సేడ్మాకి తుకారాం, ఆదివాసీ నాయకులు కుంరం నాణేశ్వర్, ఆత్రం కుసుమ్రావు, కుంరం భీమ్ రావు, కుర్సెంగా దుందేరావు, మాడవి తుకారాం, ఆత్రం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని హెూమ్ గార్డ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - ప్రతి నెల ఒకటి రెండు తేదీలలో అధికారులతో సమానంగా జీతాలు వేయాలి - ఎంసిపిఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్.



**బెల్లంపల్లి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయూ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ హెూంగార్డ్స్ అనేది భారతదేశంలో మొదటి డిసెంబర్ 1946లో, పురుడు పోసుకుంది స్వచ్ఛంద, దళం, పౌర అల్లర్లు మత అల్లర్లను నియంత్రించడంలో పోలీసులకు సహాయం చేయడానికి, తదనంతరం, స్వచ్ఛంద పౌర దళం అనే భావనను అనేక రాష్ట్రాలు స్వీకరించాయి 1962లో చైనా దురాక్రమణ నేపథ్యంలో , కేంద్రం రాష్ట్రలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సలహా ఇచ్చింది మరి ఇప్పుడు వాళ్ల స్థితిగతులు తారుమారు హెూంగార్డుల కన్నీళ్లు తుడిచే నాధుడు అడుగడుగునా ఆంక్షలు ప్రశ్నిస్తే క్రమశిక్షణ చర్యలు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేలమంది హెూమ్ గార్డులు ప్రజల కోసం అహర్నిశలు సేవలందిస్తున్నారు. వానకు తడిచి ఎండకు ఎండి ప్రజాప్రతినిధుల రాజకీయ సభలు, సమావేశాలు ఎక్కడ పెట్టిన బందో భస్తూ సమర్థంగా నిర్వహిస్తారు. ప్రజల కోసం శాంతి భద్రతల కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు. వీరి సంక్షేమం గురించి ఏమాత్రం పట్టింపు లేదు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి భద్రత కల్పించడం లేదు 25 మార్చి ఢిల్లీ అఖిలభారత హెూంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం కొనసాగింది. బ్రిటిష్ కాలంలో ఏర్పడిన ఈ సంస్థ ఇంకా స్వస్థత సేవగా కొనసాగుతూ శ్రమ దోపిడీకి గురవుతుంది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన హెూంగార్డులను మాత్రం ఎలాంటి స్వాతంత్రం లేక కాకి బట్టల నడుమ నలిగి పోతున్నారు. వీరికి కారకులు అనేకమంది అనేక కారణాలు ఎవరికి తోచిన విధంగా వారు ఆదేశాలు ఇస్తారు. ఆపద వస్తే ఆదుకునే నాధుడు కరువయ్యారు. 2016 నుండి హెూంగార్డ్ కుటుంబాలకు కారుణ్య నియామకాలు లేక వారి పిల్లలు వారి కుటుంబాలు చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కుని కోల్పోయి భిక్షాటన చేసే పరిస్థితుల్లో ఉన్నారు. ఎన్నో మార్లు విజ్ఞప్తులు చేసిన సాక్షాత్తు ఆనాడు ముఖ్యమంత్రి ప్రతిపక్ష హెూదాలో అండగా నిలబడి ఈనాడు కనీసం హెూంగార్ల గురించి పలకరింపు కరువైంది. ఈ శాఖకు అధిపతి లేక సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాల నుండి నూతన జిల్లాలు ఏర్పడిన నాడి నుండి ఈరోజు వరకు దాదాపు 100 కిలోమీటర్లు ప్రయాణం చేసి ఉద్యోగం చేస్తున్నారు. వారి పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది. వారి తల్లిదండ్రులు పోసిన భారం అవుతుంది. కానిస్టేబుల్ వలె వీరికి టి ఏ లు, హెచ్ఆర్ఏ లాంటి అలావెన్స్ లు ఏవి ఉండవు. ఆఖరికి ప్రజలను కాపాడడం కోసం దొంగలను పట్టుకోవడం కోసం పరిగెడితే ఆ సమయంలో ప్రమాదం జరిగితే ఎవరు పట్టించుకోరు. ముఖ్యమంత్రి డిసెంబర్ 6 తారీకు ప్రకటించిన హెల్త్ కార్డు ఇప్పటివరకు మోక్షం లేదు, ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా హెూమ్ గార్డ్ ల సమస్యలను తీరుస్తామని బహిరంగగా ఒక లేఖలో రాయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. హెూంగార్డులకు హెల్త్ కార్డుల అందజేయాలి, అంగన్వాడి తరహాలో హెూంగార్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, కారుణ్య నియామకాలు అమలు చేయాలి, కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో సీనియార్టీ ప్రతిపాదికన ఎక్స్ సర్వీస్ మెన్ కు ఇస్తున్న సడలింపులు హెూంగార్లకు ఇవ్వాలి, ప్రతినెల పోలీసులతోపాటు ఒకటవ తారీఖు వేతనాలు అందజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయలి.. - గెలుపుకోసం కష్టపడ్డ కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుంది - బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెంటన్న

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ నాయకులు గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెంటన్న అన్నారు మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ హయాంలో చేసిన అభివృద్ధి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు ప్రభుత్వం పథకాలు అమలు చేయడంలో విఫలమైందని గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు రైతు భరోసా రైతు రుణమాఫీ సకాలంలో అమలు చేయకపోవడం మూలంగా రైతాంగం పూర్తిగా నష్టపోయారని రైతు భీమాకు 5 లక్షలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని పేర్కొన్నారు చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సిరికొండ మండల లో జరిగింది అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ ఎంపిపి సర్పంచుల స్థానాలు పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్తలు కృషి చేయాలని గెలుపు కోసం కష్టపడి ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాదవ్ రోహిదాస్, లచ్చిరాం, సూర్యకాంతం,చందు, రంజాన్, మల్లేష్, మల్లారెడ్డి, మాధవ్, సునీల్, రాజు, కుమార్, రవీందర్, లతీఫ్, రాజేష్, ప్రకాష్, లక్ష్మణ్, వివిధ గ్రామ నుంచి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బంద్ ప్రశాంతం - ఉదయం డిపోలకే పరిమితమైన ఆర్టిసి బస్సులు - మూతపడిన వ్యాపార సముదాయాలు

**ఆదిలాబాద్ ,సూర్య మెజర్ న్యూస్ :**

టైగర్ కారిడార్ పేరిట గిరిజనులు గిరిజన ఇతరుల హక్కులకు విఘాతం కలిగించే జీవో 49 ని వెంటనే రద్దు చేయాలని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఈనెల 21న బంధుకు పిలుపునిచ్చాయి. అయితే సోమవారం చేపట్టిన ఈ బంధు ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన బంధు ప్రశాంతంగా ముగియడంతో సోమవారం ఉదయం నుంచి ఆదివాసి సంఘాల ప్రతినిధులు ఆదిలాబాద్,బోథ్, ఉట్నూర్, నార్నూర్, నేరడిగొండ, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, మండలాలతోపాటు జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సులను అడ్డుకున్నారు. ఉదయం మొదటి బస్సు బయలుదేరకుండా ఆదివాసి సంఘాల నాయకులు ఆదిలాబాద్ బస్టాండ్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు గిరిజన ప్రాంతాల్లో అటవీ అధికారుల పెత్తనం సహించేది లేదని నినాదాలు చేశారు.

### తెల్లవారుజాము నుంచే బస్సులు బంద్..

ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉదయం నాలుగు గంటలకే ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట బైఠాయించి బస్సులను కదలనివ్వకుండా అడ్డుకోవడంతో వివిధ ప్రాంతాలకు ఉదయం వెళ్లాల్సిన ఆర్టిసి బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఉట్నూర్ ఆదిలాబాద్లో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆర్టీసీ బస్సులు రోడ్ ఎక్కాయి. అటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇతర డివిజన్ మండల కేంద్రంలోని దుకాణ సముదాయాలు మధ్యాహ్నం వరకు తెర్చుకోలేకపోయాయి. అనంతరం వ్యాపార సముదాయాలు తెర్చుకోవడంతో ప్రజలతో పాటు యజమాను ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలో బంద్ ప్రశాంతంగా ముగియడంతో దీనికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 49 అమలుతో ఆదివాసీలు సాగు చేసుకుంటున్నా భూములపై హక్కులు పోలిపోతారని సంఘం రాష్ట్ర నాయకులు గోడం గణేష్ అన్నారు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49 ని టైగర్ జోన్ల ఏర్పాటు వల్ల ఆదివాసీలు తమ భూములకు కోల్పోతారని వారి జీవన విధానం దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీవోను రద్దు చేసేంతవరకు ఆదివాసీలు ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు .ఇందులో ఆదిలాబాద్ జిల్లా తుడుం దెబ్బ ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా ఉదయం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసులు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయగా తెరిచి ఉన్న దుకాణాలను మూసివేయాలని ఆదివాసి నాయకులు ర్యాలీగా చేపట్టే డిమాండ్ చేశారు. దీంతో ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులు చేపట్టిన బందు విజయవంతంగా ముగిసింది.



## కుక్కను ఢీకొని ఒకరు మృతి

**వాంకిడి జూలై 21 సూర్య మేజర్ న్యూస్**

బంధువుల ఇంట్లో ఓ కార్యక్రమానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుండగా కుక్కలు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం అడ్డ గుంటపల్లి గ్రామానికి చెందిన మొగిలి బక్కయ్య (46) అనే వ్యక్తి మహారాష్ట్ర లోని పాసిగం గ్రామంలో ఆదివారం తన బంధువుల ఇంట్లో ఓ కార్యక్రమానికి ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు. కార్యక్రమం ముగించుకుని అదే రోజు రాత్రి తిరిగి వచ్చే క్రమంలో నాలుగు వరుసల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురి అయ్యాడు. గోయగామ్ గ్రామ రోడ్డుపై అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో వేగంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్ర తాగా గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడి వైద్యుల సూచనల మేరకు మంచిర్యాలకు తీసుకెళ్లారు. అక్కడి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి అన్నయ్య మొగిలి సోమిని రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## బిడ్డను చూసి వస్తుండగా..

**వాంకిడి, జూలై 21 ,సూర్య మేజర్ న్యూస్**

హాస్టల్లో చదువుకుంటున్న బిడ్డను చూసి వస్తుండగా తన రోడ్డు ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వాంకిడి మండలంలోని ఘాట్ జనగాం గ్రామానికి చెందిన సెండె సంతోష్ (34) అనే వ్యక్తి చిన్న కూతురు సెండె అనుష్క లింగాపూర్ మండలంలోని హాస్టల్లో చదువుకుంటుంది. దీంతో ఆదివారం బిడ్డను చూసి వద్దామని తన ద్వీచక్రవాహానంపై లింగాపూర్ వెళ్లాడు. తిరిగి రాత్రి ఇంటికి వస్తుండగా ఘాట్జనగాం గ్రామ శివారులో రోడ్డుపై ఉన్న గుంతలో అదుపుతప్పి పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అక్కడికి చేరుకుని ఆంబులెన్స్ ద్వారా సంతోష్ను ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స పొందుతూ రాత్రి 10.40 గంటలకు ఆసుపత్రిలోనే మృతి చెందాడు. మృతుడి భార్య సెండె మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## జీవో 49 ను వెంటనే రద్దు చేయాలి

**కాసిపేట , జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో 49 జీవో ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆదివాసీ నాయకుల బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకానాలను ముసివేశారు. కాసిపేట మండలం కొండాపూర్ స్థానిక కొమరం భీం చౌరస్తాలో ఆదివాసీ నాయకులు బైటయించి నిరసన తెలిపారు. లారీలు బైకులను వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. దేవాపూర్ ఎస్ఐ గంగారం రాగానే నిరసన తెలిపి విరమించడం జరిగింది. ఈ సందర్బంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ. ఆదివాసిలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేసే జీ.ఓ నెంబర్ 49 ని రద్దు చేయాలని అన్నారు. ఈ జీఓ 49 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఉపసంహరించుకోవాలని అన్నారు. జీఓ 49 తడోబా, అందేరి రిజర్వు ఫారెస్టను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ నెంబర్ 49 కి కొమరం భీం కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ నాయకులు బంద్ పిలుపిచ్చారు. పీసా చట్టం అమలు చేయకుండా జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం అని అన్నారు. జీవో 49 వెంటనే ఉపాసంహరించుకోవాలని, లేని యెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పడుతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆడే. జంగు తుడుం దెబ్బరాష్ట్ర ఉపాధ్యక్షులు, మడావి వెంకటేష్ ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు, మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం. శంకర్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, పెంద్ర .హన్మంతు తుడుం దెబ్బ మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు,కనక. రాజు తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొమ్ముల బాపు నాయకపొడు సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

